18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

గురువారం 17 ఏప్రిల్ 2025 : పేజీలు 8


### రోడ్డు ప్రమాదంలో

# ఇద్దరు మృతి



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్ :** కడప నగర సమీపంలో రాయచోటి ప్రధాన రహదారిలోని బుగ్గలేటిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరవై యువకులు మృతి చెందారు. బుధవారం ఉదయం స్కూటర్ ను బులోరా వెహికల్ ఢీకొనడంతో వేంపల్లి మౌలాలి (19), జగదీశ్వర్ (20) మృతి చెందినట్లు చింతకొమ్మదిన్నె సీఐ శంకర్ నాయక్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మూల వంక నుండి బొగ్గులేటపల్లి దాబా వద్దకు భోజనానికి వెంకట జగదీశ్వర్ స్కూటీలో వేంపల్లి మౌలాలి లో ఇద్దరు వెళ్లి భోజనం చేసుకొని తిరిగి మూల వంక లో ఉన్నటువంటి వారి ఇంటికి వస్తుండగా రాయచోటి నుండి కడప వైపు వస్తున్నటువంటి ఏపీ 02 బి జె 82 44 నెంబర్ గల బొలెరో వాహనం నడుపుతున్న డ్రైవర్ రామాంజనేయులు అతివేగంతో అజాగ్రత్తగా ఉండి విష్ణు విద్యా మందిర్ పాఠశాల ఎదురుగా స్కూటీ వెనకవైపు ..మిగతా 4పేజీలో

### బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న

# ముగ్గురు అరెస్ట్

## 27 బైకులు స్వాధీనం



**చాపాడు మేజర్‌న్యూస్:** నిత్యం చోరీలకు పాల్పడుతున్న బైక్ దొంగలను చాపాడు పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 27 బైకులను స్వాధీనం చేసుకున్నామని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వెలిదండ్ల గ్రామం, లింగాల మండలానికి చెందిన కర్ణ పవన్ కుమార్ రెడ్డి (31) అతనికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ ముగ్గురు కలిసి కడప,అనంతపురం జిల్లాలలో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్లు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ ఈ.జీ అశోక్ కుమార్ పర్యవేక్షణలో మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి. రాజేంద్రప్రసాద్ సూచనల మేరకు మైదుకూరు రూరల్ సీఐ శివ శంకరయ్య, చాపాడు ట్రైనింగ్ డిఎస్పి టి. భవాని, ఎస్సై కే. చిన్న పెద్దయ్య వారి సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు అల్లాడుపల్లి క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి ఆధారాలు లేకుండా మోటార్ బైకులను నడుపుతున్నట్లు తేలింది. అనంతరం వారిని విచారించి వారి వద్ద నుండి 27 బైకులు స్వాధీనం చేసుకున్నారు. లింగాల మండలం. వెల్లిదండ్ల గ్రామంలో ప్రైవేట్ టీచర్ గా పని చేస్తున్న కర్ణ పవన్ కుమార్ రెడ్డి (31), అదే గ్రామానికి చెందిన కర్ణ లోక్నాథ్ రెడ్డి (30) మరియు పులివెందల టౌన్ మిగతా 2పేజీలో

### రెవెన్యూ అధికారులకు

# చట్టాలపై అవగాహన అవసరం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**మండల రెవెన్యూ అధికారులకు వర్క్ షాప్**



**రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకుని.. తమ పనితీరు మెరుగుపరచుకొని బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో, మండల సర్వేయర్ల తో వివిధ రకాల రెవెన్యూ అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం (వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు.**

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గ దర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజి ఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. సమస్యలపైన అవగాహన పెంపొందించడానికి తహశీల్దార్లు ప్రతి రోజు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, ఆ గ్రామంలోని సమస్యలపై దృష్టిసారించి పరిష్కార మార్గాలను వెదుకుతూ విజయవంతంగా మండల స్థాయిలో రెవెన్యూ సేవల పనితీరును మెరుగు పరచడం జరుగుతోందన్నారు. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు మిగతా 2పేజీలో

### మహిళా రక్షణే

# 'శక్తి'

## బృందాల లక్ష్యం

**శక్తి టీములను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ**




**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

మహిళలు,చిన్నారుల భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్, వారు వినియోగించనున్న 56 ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయం లోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలు వద్ద జెండా ఊపి ప్రారంభించారు. పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ తో జిల్లా ఎస్పీ మమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలను సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు,అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా మిగతా 2పేజీలో

**సింహాద్రిపురం, జమ్మలమడుగు మార్కెట్ కమిటీలకు చైర్మన్‌ల నియామకం** 4లో

**స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.సుధాకర్**



3లో

### ట్రాక్టర్ ఢీకొని

# మహిళ మృతి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో సరోజమ్మ (48)అనే మహిళ మృతి చెందింది.స్థానికుల వివరాల ప్రకారం సరోజమ్మ మిగతా 2పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
గురువారం 17 ఏప్రిల్ 2025

# రెవిన్యూ అధికారులకు.. చట్టాలపై అవగాహన అవసరం

(మొదటి పేజీ తరువాయి)

వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ఓఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. 1142 జీవో ప్రకారం ఎలాంటి భూములను ఎవరికి అసైన్ చేయాలి అనే అంశానికి సంబంధించి విధివిధానాలపై, రీ సర్వే, వెబ్ లాండింగ్, మ్యుటేషన్స్ మొదలైన అంశాల్లో క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ఎదురయ్యే సమస్యలు, అనుభవాలపై సమీక్ష నిర్వహించి, ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు, తహసీల్దార్లకు పునశ్చరణ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, ల్యాండ్స్ సర్వే ఎడి మురళీకృష్ణ, నాలుగు రెవిన్యూ డివిజన్ల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య శాఖ మంత్రి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న కేజీపి విద్యార్థి మైత్రి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు. కలసపాడు మండలం లోని పెండ్లిమరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న వీరదాసరి మైత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సిన్నింగ్ స్టార్ అవార్డు అందుకున్నదని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి తెలియజేశారు వివరాల్లోకి వెళితే కలస పాడు మండలం లోని పుల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వీర దాసరి జయ రాములు ప్రమీలమ్మల కుమార్తె అయిన వీర దాసరి మైత్రి చిన్నతనం నుండి చదువుల పట్ల బాగా శ్రద్ధ చూపుతూ తండ్రి ట్రైలర్ వృత్తి చేస్తూ తల్లి రోజువారి దినసరి కూలీగా ఉంటున్న వారి కష్టార్జితంతోనే ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు కలసపాడు లోనీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్ పెండ్లి మరి కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ నందు హెచ్ఈసి గ్రూపు నందు చదివి 897 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే 52 మంది విద్యార్థుల్లో ఈమెకు కూడా అవార్డు రావడంపై కాలేజీ యాజమాన్యం గ్రామ ప్రజలు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి మాట్లాడుతూ ఎవరైతే చదువుల పట్ల శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకుంటారో అటువంటి వారికి నేను నగదు బహుమతిని వెయ్యి రూపాయలు చొప్పున ప్రధానం చేస్తానని విద్యార్థులకు ముందుగా తెలియజేశారు ఈ విధంగా తమ కళాశాలకు మంచి పేరు తెచ్చిన వీరదాసరి మైత్రికి ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి శుభాకాంక్షలు తెలియజేస్తూ 1000 రూపాయలు నగదును బహుకరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం అమృత నగర్, ఖాదరబాద్ ప్రాంతాల్లో మహిళలకు వంట గ్యాస్ వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ చుట్టు ప్రక్కల ఎటువంటి పేలుడు పదార్థాలు లేకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా గ్యాస్ బండ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడంతో పాటు, వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని, ఏదైనా పని మీద వేరే ప్రాంతాలకు వెళ్ళే పక్షంలో రెగ్యులేటర్ ను సిలిండర్ నుండి పూర్తిగా తొలగించాలని వివరించారు. గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం కలిగితే ఇంట్లో తలుపులు, కిటికీలు తెరవాలని, స్విచ్చులు ఆన్ కానీ, ఆఫ్ కానీ చేయరాదని తెలిపారు. రెండు సిలిండర్లు వున్న వారు రెండింటిని ఒక చోట ఎట్టి పరిస్థితుల్లో వుంచరాదని, హాల్‌లో కానీ, ఆరుబయట కానీ, మరో ప్రదేశంలో కానీ వుంచాలని సూచించారు. ఈ సూచనలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఫైర్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణే 'శక్తి' బృందాల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్'ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, రద్దీ ప్రదేశాలు, కాలేజీలు, షాపింగ్ మాల్స్, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో నిఘా ఉంచాలన్నారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా విధులు నిర్వహించి నేరాల శాతాన్ని తగ్గించాలని, మహిళలపై వేధింపులు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అసాంఘిక శక్తులను చట్ట ప్రకారం శిక్ష పడేలా చూడాలన్నారు. మహిళలకు, చిన్నారులకు ఆపదలో మేమున్నామంటూ ఓ వైపు ధైర్యాన్నిస్తూ..అరాచక శక్తుల ఆట కట్టించాలన్నారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. నేరాల కు అడ్డుకట్ట వేసేలా ప్రభావంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నూతనంగా ఏర్పాటు చేసిన 7 బృందాలు: జిల్లా హెడ్ క్వార్టర్స్ లో రెండు బృందాలు, కడప సబ్ డివిజన్ -1, మైదుకూరు -1, ప్రొద్దుటూరు -1, పులివెందుల -1 , జమ్మలమడుగు -1 చొప్పున సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయన్నారు. ఈ టీమ్స్ లో ఎస్సై నేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, ముగ్గురు కానిస్టేబుళ్లు మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. కడప సబ్ డివిజన్ కు 17, మైదుకూరు సబ్ డివిజన్ కు 15, ప్రొద్దుటూరు సబ్ డివిజన్ కు 8, జమ్మలమడుగు సబ్ డివిజన్ కు 9 , పులివెందుల సబ్ డివిజన్ కు 7 వాహనాలను కేటాయించడం జరిగిందన్నారు. శక్తి టీమ్ లోని సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 , 181, 1098, 1930 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు తక్షణమే అప్రమత్తమై వేగవంతంగా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టుబడ్డ అసాంఘిక శక్తులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి తదుపరి చర్యలకై అప్పగించాలన్నారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా శక్తి టీములకు జిల్లా ఎస్.పి గారు పలు సూచనలు చేశారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని




చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా టీమ్స్ కృషిచేయాలన్నారు.

**శక్తి యాప్ పనిచేసే విధానం..**

ఒన్‌టచ్ఎస్‌వోఎస్ బటన్ వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. యాప్ ఓపెన్ చేయకుండానే ఎస్‌వోఎస్ అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందించి వేగవంతంగా చర్యలు తీసుకుంటారు.

**ముఖ్యమైన ఫీచర్లు:..**

ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్... లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ "శక్తి" యాప్‌లో పొందుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఎస్.రమాకాంత్, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు, ఆర్.ఐ లు వీరేష్, ఆనంద్, మహిళా పి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎల్లమరాజు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఇ.సి మెంబర్ మాధవీలత, సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

రాజారెడ్డి కాలనీకి చెందిన గంగిరెడ్డి అశోక్ రెడ్డి (31) అను వ్యక్తులను 16వ తేదీ ఉదయం ట్రైన్ డిఎస్పి భవాని ఆధ్వర్యంలో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు రూరల్ సీఐ జే. శివశంకరయ్య చాపాడు పోలీస్ స్టేషన్ ట్రైన్ డిఎస్పి భవాని ఆధ్వర్యంలో కేసులో ప్రధాన పాత్ర వహించిన చాపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది వి. బ్రహ్మేంద్ర, మధుసూదన్ రెడ్డి, సబ్ డివిజన్ క్రైమ్ పార్టీ పోలీసులు తిరుమలయ్య, నవీన్, గణేష్, ప్రసాద్, రాఘవరెడ్డి, మరియు మధుసూదన్ రెడ్డి వారి సిబ్బందిని మరియు సబ్ డివిజనల్ క్రైమ్ పార్టీ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

## సింహాద్రిపురం, జమ్మలమడుగు మార్కెట్ కమిటీలకు చైర్మన్ ల నియామకం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 30 మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కడప జిల్లాకు సంబంధించిన పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మార్కెట్ కమిటీకి బండి రామసూరారెడ్డి(టీడీపీ), జమ్మలమడుగు మార్కెట్ కమిటీకి సింగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి(టీడీపీ) లను ప్రభుత్వం నియమించింది. దీంతో జిల్లాలోని పది మార్కెట్ కమిటీలలో ఐదు మార్కెట్ కమిటీలకు చైర్మన్ ల నియామకం పూర్తయింది. మరో ఐదు కమిటీలకు చైర్మన్ లను నియమిం చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారు. ఆ మేరకు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సైతం ఇప్పటికే జాబితా సమ ర్పించారు. దీంతో త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీలకు చైర్మన్‌లను నియ మించే అవకాశం ఉంది.

# ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం తన కుమార్తెతో స్కూటీపై వెళుతుండగా రైల్వే గేటు సమీపాన ట్రాక్టర్ స్కూటర్ ను ఢీకొన్న సంఘటనలో ఆమె ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది మృతి చెందిన మహిళ పట్టణంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన మహిళగా గుర్తించారు ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను వదిలేసి పరార్ అయ్యారు అని స్థానికులు తెలిపారు.ఈ మేరకు కమలాపురం ఎస్సై విద్యాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతురాలికి కుమార్తె కుమారుడు ఉన్నారు కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్ కు తరలించారు

## సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రామ సుబ్బారెడ్డి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా తొండూరు మండలం సంతకొవ్వూరు గ్రామానికి చెందిన రామసురా రెడ్డిని కూటమి ప్రభుత్వం. నియమించింది. రాష్ట్రంలో మరో 30 మంది మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. వాటిలో భాగంగా సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఈ పదవి రావడానికి సహకరించిన పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా సింగం రెడ్డి నాగేశ్వర రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మరో 30 మంది మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ చైర్మన్ ల కమిటీ లో జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ చైర్మన్గా టీడీపీ నాయకుడు సింగంరెడ్డి నాగేశ్వర రెడ్డిని నియమించారు.ఈ పదవి రావడానికి సహకరించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి, నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ భూపేశ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## జడ్.పి.హెచ్.ఎస్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని జడ్పీ హై స్కూల్ లో బుధవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్నం భోజన పథకం మెనూలో మార్పులు చేసి పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కలసపాడులో శ్రీ మౌలాలి స్వామి దర్గా ఉరుసు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడులోని చెన్నుపల్లి రహదారిలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న శ్రీ మౌలాలి స్వామి దర్గాలో ఈనెల 18వతేదీనుండి రెండు రోజులపాటు ఉరుసు మహోత్సవం నిర్వహించనున్నట్లు మండల మాజీ కోఆప్షన్స్ సభ్యులు వింజమూరు హుస్సేన్ పీరా తెలిపారు ఆయన మాట్లాడుతూ శ్రీ మౌలాలి స్వామి దర్గా ఉరుషు మహోత్సవంలో ప్రజల ప్రజలందరూ పాల్గొని శ్రీ మౌలాలి స్వామి దర్గా ఉరుసు ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. 18వ తేదీన ఖవాలీ, జెండా ఊరేగింపు 19వ తేదీన గంధం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు మండలంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేస్తూ స్వామివారి దీవెనలు పొందాలని ఆయన కోరారు.

## సోనియా,రాహుల్ పై ఈడి ఛార్జ్ షీట్ రాజకీయ కక్ష సాధింపు : తులసి రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ డిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో మంగళవారం ఛార్జ్ షీట్ వేయడం కక్ష సాధింపు చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ డిల్లీ లోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో ఛార్జ్ షీట్ వేయడం మోడీ ప్రభుత్వ రాజకీయ కక్షకు పరాకాష్ట అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని స్పష్టంగా తెలుస్తోందన్నారు. మోడీ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు కాంగ్రెస్ భయపడదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరంగా, చట్టపరంగానే ఈ సమస్య పై పోరాడుతామని తెలిపారు. 2015 అక్టోబర్ 22 వ తేదీన విజయ దశమి నాడు ప్రధాన మంత్రి హోదాలో మోడీ అమరావతి ప్రాంతంలో ఉద్దండ రాయుని పాలెం వద్ద రాజధాని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని, డిల్లీ నుంచి పార్లమెంటు మట్టిని, యమునా నది నీటిని తెచ్చి అట్టహాసంగా ప్రజల సమక్షమున శంఖు స్థాపన చేశారని గుర్తు చేశారు. మళ్లీ 2025 మే 2 వ తేదీన శంఖు స్థాపన చేయబోతుండడం విడ్డూరమన్నారు. గత 10 సంవత్సరాలలో రాష్ట్రంలో 2019 వరకు చంద్రబాబు ప్రభుత్వం, తర్వాత 2024 వరకు జగన్ ప్రభుత్వం వుండగా కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వుందని, రాజధాని నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుండిపోయాయని విమర్శించారు. విభజన చట్టంలో సెక్షన్ 94 ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సి ఉండగా మోడీ ప్రభుత్వం ఇవ్వలేదని, రాజధానికి కావలసింది నిధులు మళ్ళీ మళ్ళీ శంఖు స్థాపన లు కాదని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూల నజీర్, అలీ, సుజీత్, బాబా, ఖాజా, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, జయరామ్ రెడ్డి, రమణ, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

## రైతులకు రాయితీతో పవర్ స్ప్రేయర్లు



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** సస్యరక్షణ విభాగం కింద రైతులకు రాయితీతో పవర్ స్ప్రేయర్లను అందించడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కొలవలి, ఉప్పలూరు, యామవరం గ్రామాల్లో వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకుని, రాయితి పోను రైతు వాటా డబ్బులు చెల్లించిన రైతులకు సస్య రక్షణ విభాగం క్రింద పవర్ స్ప్రేయర్లు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీ పనిముట్లను తీసుకున్న రైతులు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ప్రతి రైతు చక్కగా వాడుకుని కూలీల కొరత ను అధిగమించి,మంచి దిగుబడులను సాధించాలని కోరారు.రైతులకు వ్యవసాయ పనిముట్లను రాయితీ క్రింద అందించి వ్యవసాయాన్ని మరింత సులువు తరం చేయడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.వ్యవసాయమును లాభ సాటిగా మార్చడమే ప్రభుత్వ ఆలోచన అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## కాశినాయన దేవాలయ ప్రాంగణంలో కూల్చివేసిన వాటిని పున నిర్మించడం జరిగిందని చెప్పడం అవాస్తవం

### మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్: శ్రీఅవధూత కాశి నాయన గుడి ప్రాంగణంలో కూల్చివేసిన అన్ని పునర్ నిర్మించలేదని కేవలం కల్యాణకట్ట షెడ్డు నిర్మాణం మహిళల సంబంధించి బాత్రూం గోడను కట్టారని బస్సు సౌకర్యం కల్పించ ర ని. గోశాలకు సంబంధించి కానీ. భక్తులు ఉండే షెడ్లను వంట రూములను మిగతా బిల్డింగులను పునర్మించలేదని ఆయన అన్నారు. మంత్రి నారాలోకేష్ బాబు మీడియా ద్వారా ఫారెస్ట్ అధికారులు కూల్చివేసినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పడం జరిగిందని తానే సొంత నిధులతో పున నిర్మించడం చేస్తామని చెప్పారని కానీ ఇంతవరకు జరగలేదని. ఇక్కడి వారు మాట్లాడుతూ నాయకులు వస్తున్నారు చూస్తున్నారు పోతున్నారు కానీ కూల్చివేసినవన్నీ పున:నిర్మించలేదని ఆగిపోయిన గుడి నిర్మాణం ప్రారంభించడానికి అనుమతులు ఇంకా రాలేదని కానీ నాయకులు మాత్రం పర్మిషన్ వచ్చింది అని చెప్పడం చూస్తుంటే లక్షలాదిమంది శ్రీ అవధూత కాశి నాయన భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని. కేవలం ఐదు లక్షల రూపాయల చెక్కు ఇచ్చారని కానీ కూల్చివేసిన వాటిని కట్టే దానికి అది ఏమాత్రం సరిపోదని. కూచివేసిన వాటిని వెంటనే పున నిర్మించాలని. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నాయకులు తొందరగా పరిమిషన్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని. గుడి నిర్మాణానికి సంబంధించిన. సామాగ్రి అన్ని ఉన్నాయని. కానీ పర్మిషన్ లేనందు నే ప్రారంభించలేదని. ఇక్కడి ఆలయ కమిటీ వారు తెలియజేస్తున్నారన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.సుధాకర్

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** స్పెషల్ బ్రాంచ్ నూతన డీఎస్పీగా ఎన్.సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. 1991 లో పోలీస్ శాఖలో ఎస్.ఐ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, వేముల, వేంపల్లి, చక్రాయపేట, కొండాపురం తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. సి.ఐ గా పదోన్నతి పొందిన అనంతరం తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, బనగానపల్లి సర్కిల్, అదోనీలలో విధులు నిర్వహించారు. డీఎస్పీ గా పదోన్నతి పొంది ఎస్.సి ఎస్టీ సెల్ విభాగం లో నెల్లూరు, అన్నమయ్య జిల్లాలో పనిచేశారు. ఇటీవల రాజంపేట డి.ఎస్.పి గా పనిచేస్తూ బదిలీలలో భాగంగా కడప స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి గా విధుల్లో చేరారు. తన సర్వీస్ లో అత్యుత్తమ సేవలందించినందుకు అనేక రివార్డులతో పాటు 2010 సం లో సేవా పతకం తో పాటు 2022 సం.లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమసేవా పతకం అందుకున్నారు.

## సమాచారం లేకుండా తనిఖీలు చేయడమేమిటి

### తనిఖీలు నిర్వహిస్తే పాత్రికేయులకు చెప్పరా
### గుట్టు చప్పుడు కాకుండా తూతూ మంత్రంగా తనిఖీలు
### సమాచారం ఇవ్వని విజిలెన్స్ అధికారులు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పలు హోటళ్లను విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారే తప్ప, పాత్రికేయులకు ఎటువంటి సమాచారం ఇవ్వడంలేదు. దీనికితోడు తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి నామమాత్రంగా కేసులు పెట్టి తర్వాత మొదటి తప్పు కింద వదిలేసి వారి వద్ద నుంచి విజిలెన్స్ అధికారులు మామూళ్లు వసూళ్లు చేసినట్లు సమాచారం. అసలు తనిఖీలు చేస్తున్నట్లు మీడియాకు సమాచారం లేకుండా తనిఖీలు చేయడమేమిటని పలువురు చర్చించుకుంటున్నారు. విజిలెన్స్ అధికారులు తమకు నచ్చిన వారికి సమాచారం ఇస్తున్నట్లు తెలుస్తోంది. మంగళవారం సాయంత్రం పులివెందుల పట్టణంలోని పలు హోటల్లళ్లను విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు నారాయణప్ప, శివన్న, బాబు మోజేస్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ సుదీర్ఘ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఓ హోటల్లో 8. మరో హోటల్లో 7 గృహ అవసరాల సిలిండర్లను స్వాధీనం చేసుకుని పంచనామ ద్వారా జప్తు చేసి పులివెందుల సివిల్ సప్లయ్ డీటీకి అప్పగించారు. దీని ఆధారంగా 48గంటల్లోపు కడప జేసీకి, కోర్టులో కేసు ఫైల్ నమోదు చేశారు. ఇంత జరుగుతున్నా మీడియాకు ఎటువంటి సమాచారం లేకుండా విజిలెన్స్ అధికారులు గోప్యంగా ఉంచడానికి గల కారణాలు ఏమిటో అర్థం కావడంలేదని పలువురు బహిరంగంగా పేర్కొంటున్నారు. ఈ విషయమై విజిలెన్స్ అధికారిని వివరణ కోరేందుకు చరవాణి ద్వారా పలుమార్లు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు

## పట్టణంలో నూతన ఆప్కాస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** సిఐటియు ఆధ్వర్యంలో ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జమ్మలమడుగు డివిజన్ కమిటీ అధ్యక్ష , కార్యదర్శులుగా జి.చెన్నయ్య, రేణుకాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ నందు పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆప్కాస్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం కోసం సీఐటీయూ కార్మికుల సంఘం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేసే ఆలోచనలో ఉందని కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్న నేపథ్యంలో కార్మికులు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.కార్మికులు అలాంటి భయాందోళనకు గురి కాకూడదని అన్నారు. ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు ఐక్యంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. అధ్యక్షుడు జి.చెన్నయ్య, కార్యదర్శిగా రేణుకాను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ సభ్యులుగా వల్లి, కరిముల్లా, గోపాల్, డానియల్ జి.కుమార్,బాలు,కృప,రవి కె.కుమార్ ,అశ్వత్ ,భాన మూర్తి కీర్తన ,లక్ష్మి ,బాలు,సాయి, రవి నాగేష్ ,రాజేశ్వరి ,రాధస్వరూప ,ప్రీతి విద్యలతలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతన సిబ్బంది పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక దర్శనం కల్పించండి



**వేముల మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం లోని పుణ్యక్షేత్రం అయిన శ్రీ గండి ఆంజనేయ స్వామి దేవస్థానంలో దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె వెంకటసుబ్బయ్య కు వినతి పత్రం ను వైఎస్ఆర్ సిపి పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ బుదవారం అందజేశారు. ఈసందర్భంగా చాగలేటి భాస్కర్ మాట్లాడుతూ గండిలో దివ్యాంగుల కు దర్శన విషయం లో ఆలయ సిబ్బందికి గాని, ఆలయ పరిపాలన అధికారికి గాని, దివ్యాంగులకు, వృద్ధులకు, దర్శనం కల్పించాలని కనీసం అవగాహన లేకపోవడం చాలా బాధాకరమన్నారు .ఆలయ చైర్మన్ కావలి కృష్ణ తేజ ను దివ్యాంగులకు, వృద్ధులకు, దర్శనం కల్పించాలని కోరడం జరిగింధి అని ఆయన వెంటనే స్పందించి ఖచ్చితంగా దివ్యాంగులకు వృద్ధులకు దర్శనం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి , ఈశ్వరయ్య ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి - ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కోరారు. బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డి కలిశారు. అనంతరం ప్రొద్దుటూరులో జరగవలసిన ప్రధాన రోడ్ల విస్తరణ, గత ప్రభుత్వంలో ఆగిపోయిన అభివృద్ధి పనులపై విన్నవించారు. ప్రొద్దుటూరులో ప్రధానరోడ్ల విస్తరణ జరిపి పట్టణాన్ని అభివృద్ధి పరచాలని, ప్రొద్దుటూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, రోడ్ల విస్తరణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండా రెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, పార్టీ పరిశీలకుడు ప్రసాద్, నాయకులు ముక్తియార్, ఇవి సుధాకర్ రెడ్డి, వద్ది బాలుడు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రొద్దుటూరు విద్యార్థుల ప్రభంజనం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయిలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ తుది ఫలితాలలో శ్రీ చైతన్య ప్రొద్దుటూరు విద్యార్థులు విజయ దుందుభి మోగించారని శ్రీ చైతన్య స్కూల్ ఏ.జి.ఎం నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ కింద ఐదుగురికి లాప్టాప్‌లు, మొదటి బహుమతి కింద 9 మందికి ట్యాబ్లు, రెండవ బహుమతికి 7మందికి, మూడవ బహుమతి 14 మందికి, నాలుగో బహుమతి 15 మందికి, ఐదవ బహుమతి 15 మందికి, మరియు కన్సోలేషన్ ప్రైస్ గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు 618 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని వివరించారు. అత్యుత్తమైన విద్యాబోధన ఉన్నతమైన ఉపాధ్యాయుల పర్యవేక్షణ వలన ఇంతటి ఘనవిజయం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రైజులు ప్రథమ,ద్వితీయ,తృతీయ, నాల్గవ,ఐదవ బహుమతులు గెలుపొందిన విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మురళీధర్ ప్రిన్సిపల్ రహమతుల్లా, వినోద్ కుమార్, కీర్తన, హైందవి, తమాలి, రమేష్, డీన్లు ఇన్చార్జీలు పాల్గొని గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు.

# గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా




వేంపల్లె, మేజర్‌న్యూస్: గుండె సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తతో ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. ప్రస్తుత కాలంలో గుండెపోటు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వేంపల్లె పట్టణంలోని గండిరోడ్డులో చికెన్ దుకాణదారుడైన ఓ యువకుడు కార్డియాక్ అరెస్ట్ కు గురై మృతి చెందిన విషయం తెలిసిందన్నారు. చాలా మంది గ్యాస్ట్రిక్ సమస్య అంటూ ఏమరుపాటుతో మందుల దుకాణాల్లో మెడిసిన్ తీసుకుంటున్నారని, వైద్యులను సంప్రదించకూండా తీసుకోవద్దని సూచించారు. వయసుకు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత కొలెస్ట్రాల్, ఇసిజి తదితర పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. మానసిక ఒత్తిడి తగ్గించుకొని తగిన విశ్రాంతి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు వ్యాయామం, యోగా, నడకకు తగిన సమయం కేటాయించాలని, ఆహారపు దుర అలవాట్లు, ధూమపానం, మద్యపానం ఉన్న వారికి రిస్క్ ఎక్కువ ఉంటుందని తెలిపారు. మనిషి జీవనానికి ఆరోగ్యం ఎంతో ప్రాముఖ్యమైందని వెల్లడించారు. వీటిపై శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# ఆర్టీసీ బస్సు తగలడంతో వ్యక్తికి గాయాలు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని సీతారాంపురం క్రాస్ రోడ్డు వద్ద మార్చి నెల 17వ తేదీన బోర్వె ల్ ఆపరేటర్ మనోహర్ తన ద్విచక్ర వాహనం లో వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు డ్రైవర్ రామాయణపు రామస్వామి అతివే గంగా, అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా మనోహర్ రోడ్డుపై ఎగిరి పడగా అత ని కన్ను, కాలుకు గాయాలవ్వగా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స తీసుకొని, అనంతరం మెరుగైన చికిత్స కొరకు వేలూరు ఆసుపత్రికి తరలించడం జరిగింది. బుధవారం మనోహర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్ పై పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పర్నపల్లి , వెలిదండ్ల గ్రామలలో సబ్సిడీ పవర్ స్ప్రేయర్స్ పంపిణీ

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్




లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని పర్నపల్లి, వెలిదండ్ల గ్రామలలో వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ (రాయితీకి పవర్ స్ప్రేయర్స్ దరఖాస్తు చేసుకున్నా రైతులకు మండల వ్యవసాయ అధికారి రమేష్ స్థానిక రైతు సేవా కేంద్రాల్లో రైతు సేవా కేంద్ర సిబ్బందితో కలిసి ఆయా రైతులకు అందచేశారు. అలాగే ట్రాక్టర్ తో నడిపే యంత్ర పరికరాలు సబ్సిడీ లో ఉన్నందున కావలసిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందినీ కలిసి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పర్నపల్లి, వెలిదండ్ల గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రసన్న, హుస్సేన్ భాషా పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ ప్రోగ్రాం గురించి అవగాహన




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఈ బొమ్మేపల్లి గ్రామ పంచాయతీలో గర్భవతులు బాలింతలకు పోషణ పక్వాడ ప్రోగ్రాం గురించి అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ ప్రోగ్రాం లో గర్భవతులు మరియు బాలింతలు మునగాకు,ఆకుకూరలు, వేరుశనగపప్పు, బెల్లం మొదలగునవి తీసుకుంటే వీటిలో ఐరన్ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, అంగన్వాడి కార్యకర్తలు భాగ్యలక్ష్మి, మహిళా పోలీసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భజేంత్రి మధుబాబు కుటుంబానికి పరిహారం అందించిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ : పొలతల మల్లేశ్వర స్వామి దేవ స్థానంలో భజేంత్రి గా పని చేస్తూ ఆకస్మాత్తుగా మరణించిన మధుబాబు కుటుంబానికి కమలాపురం శాసన భ్యులు పుత్తా చైతన్య రెడ్డి ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. బుధవారం కడప నగర సమీపంలోని బిల్టాప్ పుత్తా ఎస్టేట్ టీడీపీ కార్యలయం లో చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. మదుబాబు మరణాన్ని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఎండోమెంట్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎండో మెంట్ కమిషనర్ మంజూరు చేసిన పరిహారం 3 లక్షల రూపాయల చెక్కును మరణించిన మధు బాబు సతీమణి జి పద్మజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కృష్ణ నాయక్, టీడీపీ నాయకుడు సరిగి రెడ్డి రాజా రెడ్డి పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### సియం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు

### బి. మఠం మత్స్యకార సంఘం టిడిపి నాయకులు బోలా శ్రీనివాసులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఉన్న మత్స్య కారులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన ధ్యేయమని కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండల మత్స్యకార సంఘం, తెలుగు దేశం నాయకులు బోలా శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దా నాలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని, దానిలో భాగంగానే మత్స్య కారులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తుంది అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేవలం చేపల వేట చేసుకొని జీవనం కొనసాగించే వారి కోసం ఈ నెల 26 వ తేదీన మత్స్యకారులకు 20వేల రూపాయలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం లోని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం చాలా సంతోసమని ఆయన అన్నారు. చేపల వేట నిషేధమైన జులై, ఆగష్టు నెలలో మత్స్య కారులు ఎటువంటి ఇబ్బందీ పడకుండా వారికి 20వేల రూపాయలు ఇవ్వడం చాల సంతోషం అని అన్నారు. రాయల సీమ జిల్లాల లోని మత్స్యకారులకు కూడా న్యాయం చేయాలన్నారు. చేపల వేట నిషేధం అయినా ఆ రెండు నెలల్లో కేవలం సముద్ర తీర ప్రాంతాల వారికే ప్రభుత్వం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని, కానీ రాయలసీమ జిల్లాలలో కూడా, చెరువులు, డ్యాం లలో చేపలు పట్టకొని జీవనం సాగించే వారు చాల మంది ఉన్నారని, అలా చేపల వేట చేసే వారిని, వారికి ఉన్న లైసెన్సులను గుర్తించి, వారికి కూడా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చేలా ఆలోచించి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకారులు అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే కూటమి ప్రభుత్వానికి రాష్ట్రం లోని మత్స్య కారులు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు.

# పంట నష్టం అందలేదని ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన నాయకులు



లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండలంలోని మండల వైసిపి నాయకులు,రైతు విభాగ అధ్యక్షులు, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,లింగాల మండల కన్వీనర్, బాబుల్ రెడ్డి, కార్యకర్తలు కలిసి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డిని కలసి ఏప్రిల్ 2,3 తేదీలలో అకాల వర్షానికి 1100 ఎకరాలు అరటి పంట దెబ్బతిన్నది, దెబ్బతిన్న పంటను పరిశీలించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల పంట పొలాల్లో పరిశీలించారు. అనంతరం కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు తొందరగా నష్టపరిహారం అందేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు రైతుల ఖాతాలలో డబ్బులు పడింది లేదు అని విమర్శించారు. మళ్లీ సోమవారం రాత్రి అకాల వర్షానికి లింగాల, పెద్ద కుడాల, చిన్న కుడాల, రామన్నతలపల్లి, గుణగణపల్లి, గ్రామాలలో 250 ఎకరాలు అరటిపంట నష్టం వాటిల్లిందని, జిల్లా మినిస్టర్ వచ్చి పోయిన కూడా ఇంతవరకు చలనమే లేదని, మినిస్టర్ ఫోటోలు కే పరిమితమైందని వారు అన్నారు. ఇది ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఇది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తాను అవసరమైతే దీనిమీద పూర్తిస్థాయిలో విచారణ జరిపించి పులివెందులలో ఆర్డీఓ ఆఫీస్ వద్ద రైతుల సమస్యల గురించి నిరసన తెలుపుతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల మండలం నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఢీకొట్టడంతో స్కూటీ లో ఉన్న ఇరువురు రక్తదాయాలతో రోడ్డుపై పడ్డారని వారిని చికిత్స కొరకు రిమ్స్ హాస్పిటల్ కు తరలించగా వైద్యులు జగదీశ్వర్ అక్కడే మృతి చెందడం వేంపల్లి మౌలాలి చికిత్స పొందుతూ రిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందినట్లు అని తెలిపారు. మృతుడు మౌలాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## తాటి ముంజలు వచ్చేసాయి



పులివెందుల మేజర్ న్యూస్ వేసవి రాగానే గుర్తుకు వచ్చేవి పల్లెల్లో తాటి ముంజలు ఒకటి. సమయము సందర్భము కావడం తో అవి మార్కెట్లోకి వచ్చే సేయ్. వాటి ధర డజను 100 రూపాయల చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పండ్లలో తాటి ముంజలు ఒకటి. తాటి చెట్లు ఎక్కువగా వంకలు వాగులు అది పరివాహక ప్రాంతాలలో దర్శనమిస్తాయి. ఏడాదికి ఒకసారి ఫలాలను అందిస్తాయి. ఈ తాటి ముంజలు సగటు మనిషి ఆరోగ్యానికి ఎంతో తోడ్పాటును అందిస్తాయి. తీరానికి కావాల్సిన ఏబిసి విటమిన్లు, ఐరన్, జింక్, పొటాషియం, వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండ టం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయి. చికెన్ పాక్స్‌తో బాధపడే వారికి దురద నుంచి ఉపశమనం అందించి శరీరాన్ని చల్లగా మారుస్తాయి. వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు కూడా ఒకటి. ఇవి చూడటానికి జల్లిలా పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా వాటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని ఐస్ ఆపిల్ అని కూడా పిలుస్తారు. ఎండాకాలం ప్రారంభం కాగానే మార్కెట్లో దర్శనమిస్తాయి. శరీరాన్ని చల్లబరిచే ఈ తాటి ముంజల్లో ఉండే పోషకాలు ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. ఎండా కాలంలో ఎన్ని నీళ్లు తాగినా అది చెమట రూపంలో బయటకు వెళ్లిపోయి డిహైడ్రేషన్ సర్వసాధారణం. కాబట్టి ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండడం వల్ల ఉంటే అనేక సమస్యల నుంచి పోవచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, చక్కెరలను బ్యాలెన్స్ చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ బి.ఐరన్, క్యాల్షియం శరీరానికి అవసరం. చాలా మంది ముంజలపైన పొట్టు లాగా ఉండే పైపర తీసేసి తింటూఉంటారు. ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోష కాలు ఉంటాయి. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇవి అవసరం ఈ పొట్టు వల్లే శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి తాటి ముంజలను పొట్టు తీయ కుండా తింటే ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. వేసవిలో మాత్రమే లభించే తాటి ముంజల వల్ల ఉపయోగాలు ఉన్నాయని అర్థమవుతుంది. తాటి ముంజల పొట్టు వేసవిలో వచ్చే చెమట కాయలను మటుమాయం చేస్తాయి. శరీరంపై చెమట కాయలు లేసిన ప్రాంతంలో ఈ తాటి ముంజల పైపొట్టును రుద్దితే చెమటకాయలు మాయమైపోతాయి. తాటి ముంజలు తినడం వల్ల శరీరం చల్లబడి చెమట కాయలు వేసే అవకాశం కూడా లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు.





## జెసి గ్రామ రెవెన్యూ సహాయకుల వినతి

కడప మేజర్ న్యూస్: 2014 సంవత్సరం నుంచి గ్రామ సేవకులకు వేతనాలు పెంచలేదని వేతనాలు పెంచాలని వీఆర్ఏ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ , యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర వెంకటపతి, జిల్లా కోశాధికారి అశోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, శివ,వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి చేశారు. ఇచ్చే వేతనం ఏ మూలకు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన వీఆర్ఏల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్య మంత్రులు మారు తున్నారు కానీ, వీఆర్ఏల కష్టాలు సమస్యలు తీర్చేవారు లేరని తెలిపారు. ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న కనికరించడం లేదు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా గా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదు. ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత గిరిజన మైనార్టీ బడుగు బల హీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, అటెండర్ నైట్ వాచ్మెన్ ప్రమోషన్ల శాతాన్ని 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్ గా ప్రమోషన్లు ఇవ్వాలని కోరడమైనది.

## బాపతి వారి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలం నారాయణ పల్లె గ్రామానికి చెందిన దువ్వూరు మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కీర్తిశేషులు గుర్రాల మునిరెడ్డి వారి ధర్మపత్ని నారాయణపల్లి సర్పంచ్ రవణమ్మ ల మనవడు, గుర్రాల సన్నా, గుర్రాల రామమునిరెడ్డి వారి మేనల్లుడు వివాహ వేడుకలో బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులోని సి వి కళ్యాణమండపం నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మైదుకూరుమాజీ శాసన సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల ఎంపిపి, కానాల జయ చంద్రారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీమాన్ నారాయణరెడ్డి, దువ్వూరు మండల మాజీ జెడ్పిటిసి గోపిరెడ్డి బాబు, జిల్లెల్ల లక్ష్మిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలుపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.





## కమిషనరును కలిసిన మాజీ రాజ్యసభ సభ్యులు

యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీ పరిధిలోని పుష్పగిరి మండలంలో గల 9 వార్డులో కరెంటు స్తంభాలు లేని కారణంగా తరచు ప్రమాదం జరుగుతున్నాయని కరెంటు స్తంభాలు నాటాలని అక్కడ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని బుధవారం మున్సిపల్ కమిషనర్ శేషపాణికి రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి వినతిపత్రం అంద జేశారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యశర్మ, జానకిరామ్, జయరామ్ రెడ్డి, గంగయ్య, వెంకటసుబ్బయ్య, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్ పాల్గొన్నారు.

## గంగ జాతరకు ఎంపీని ఆహ్వానించిన సర్పంచ్ వీరారెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్: మండలంలోని చింత కుంట గ్రామంలో మూడు రోజులపాటు జరగనున్న గంగ జాతర కు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని ఆహ్వానించినట్లు చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి తెలిపారు. బుధవారం పులివెందులలోని ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి శుక్ర, శని, ఆది వారాల్లో చింతకుంట గ్రామం నందు జరిగే గంగ జాతర (ఆవులపబ్బం) నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వీరారెడ్డి తెలిపారు. ఎంపీ అవినాష్ రెడ్డికి జాతరకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేసినట్లు వీరారెడ్డి తెలిపారు. ఇందుకు ఎంపీ అవినాష్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా హాజరవుతా నని అన్నారని ఆయన తెలిపారు.





## ఉపాధి కూలీలందరికీ పని కల్పించాలి

### ఉపాధి ఎపిఓ లక్ష్మీనారాయణ

దువ్వూరు,మేజర్ న్యూస్: దువ్వూరు మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని అడిగిన ప్రతి ఒక్క కూలికి పని కల్పించాలని మండల ఉపాధిహామీ ఎపిఓ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ ఎపిఓ లక్ష్మీనారాయణ,ఈ సి ఇందిరా ప్రియాంక మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్క కూలికి ఉపాధి హామీ పని కల్పించాలని, ప్రతి కూలికి 307 రూపాయలు కూలి వచ్చే విధంగా కొలతల ప్రకారం పని చేయించాలని మరియు ఉదయం 6 నుండి 10.30 గంటల వరకు పని చేయించాలని సూచించారు. సమావేశంలో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధిసిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

### రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు



కడప (మేజర్ న్యూస్) మాల, మాదిగలు,వాటి ఉపకులాల మధ్య అంతరాలను పెంచే ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని దానిని వెంటనే ఉప సంహరించుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబు డిమాండ్ చేశారు బుధవారం కడపలోని తన కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ రోజు ఎస్సీ వర్గీకరణపై ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేస్తూ డిఎస్సీ ఉద్యోగాల నుంచి వర్గీకరణ అమలు చేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు.రాజ్యాంగంలో దళితులకు కల్పించిన రిజర్వేషన్ వ్యవస్థను అపహాస్యం చేయడమే అవుతుందని చెప్పారు.అంబేద్కర్ ఆశయాలకు, రాజ్యాంగ వ్యతిరేక మైన విధానాలతో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయడం దళిత జాతికి తీరని ద్రోహం చేయడమే అవుతుందని అన్నారు.గతంలో ఏపి ఉమ్మడి రాష్ట్రం సిఎం గా చంద్రబాబు ఉన్నప్పుడే ఎస్సీ వర్గీకరణ తీసుకొస్తే అప్పటి ఏపి హైకోర్టు దాన్ని తీవ్రంగా పరిగణించి కొట్టి వేయడం జరిగిందన్నారు.తర్వాత జరిగిన పరిణామాల్లో సుప్రీంకోర్టు 5 మంది తో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చెల్లదంటూ చెన్నయ్య వర్సెస్ ఏపి రాష్ట్రం కేసులో స్పష్టంగా తీర్పు చెప్పడం జరిగిందని చెప్పారు. సదరు కేసులో ఎస్సీలకు మధ్య ఉన్న అంతరాలను వివక్షతగా పరిగణించలేమని తీర్పు చెప్పిందన్నారు. 2000 సంవత్సరంలో సిఎంగా చంద్రబాబు రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టం చేశారని చెప్పారు.అయి నప్పటికీ ఈ దుర్మార్గపు చట్టాన్ని కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింద న్నారు అయితే పంజాబ్ లో వర్గీకరణ పై జరిగిన కేసులో ఏపిని ఇంప్లీడ్ చేయడం జరిగిందన్నారు. మూడు దశాబ్దాల తర్వాత కూడా మళ్లీ సుప్రీంకోర్టు తిరస్కరించిన అంశాన్ని చంద్రబాబు తెరపైకి తేవడం వెనుక రాజకీయ లబ్ధి, దళితుల మధ్య చిచ్చు పెట్టడమేనని రమేష్ బాబు తీవ్రంగా ఖండించారు.అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్ర చూడ్ తో ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యాంగ విరుద్ధ మైన ప్రకటన ఇప్పించడం చట్ట విరుద్ధమన్నారు.చంద్రచూడ్ చెప్పిన వ్యక్తి గత అభిప్రాయాలను ఎలా పరిగణనలోకి తీసుకుంటారని ప్రశ్నించారు

# ప్రమాదాలు సంభవించక ముందే చర్యలు తీసుకుంటాం

## సంవత్సరాల పైబడిన పాత మిద్దెలకి నోటీస్ జారీ చేస్తాం

## పురపాలక కమిషనర్ రాముడు





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా ఉన్న పాత భవనాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నటువంటి భవనాలకు ముందస్తుగా భవన యజమానులకు నోటీసులు జారీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే పులివెందుల పట్టణ పరిధిలోని పాత గంగిరెడ్డి హాస్పిటల్ సమీపాన ఉన్న పాత మిద్దె పక్కన ఉన్నటువంటి సందులో ఎక్కువగా పిల్లలు వాహనదారులు సంచరిస్తూ ఉంటారని , ప్రతిరోజు ఎంతో రద్దీగా ఉన్నటువంటి మెయిన్ రోడ్డు నుండి అటువైపు ఎక్కువగా ఉదయం లేచినప్పటి నుండి సంచరిస్తూ ఉంటారని, అ పాత మిద్దె కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని, అంతేకాకుండా చిన్నపాటి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏ టైంలో ఏం జరుగుతుందో ఆ ప్రాంత ప్రజలు వాహనదారులు భయ భయభ్రాంతులకు గురవుతున్నామని మున్సిపల్ అధికారులు ఇలాంటి పాత మిద్దెల పైన చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కొన్ని దినపత్రికలలో ఈ విషయాలను ప్రచురించి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆవేదన చేసిన విషయము తెలిసినదే, ఈ విషయాలపై కొన్ని దినపత్రికలలో ప్రచురమైన విషయాలను మున్సిపల్ కమిషనర్ రాముడు ను పత్రిక సోదరులు వివరణ కోరగా పాత భవనాన్ని మున్సిపల్ అధికారులను పంపించి,పాత భవన ఇంటి యజమాని పగలగొట్టుకునేందుకు అర్జీ పడితే వాటిని పడగొట్టేందుకు పరిమిషన్ ఇస్తానని ఆయన తెలిపి ఇంటిని పరిశీలించి ఇంటి యజమానికి నోటీసి ఇస్తామని తెలిపారు. ఒకవేళ ఇంటి యజమాని పాత భవనాన్ని మున్సిపల్ అధికారులు తెలిపిన గడువు కాలంలో పడగొట్టని ఎడల మున్సిపల్ అధికారుల సమక్షంలో పడగొట్టి ఆ ప్రాంత ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు సంభవిం చకుండా చర్యలు చేపడతామని తెలిపారు.



# పశువులకు నీటి తొట్లకు భూమి పూజ

## ఎంపీడీవో రామకృష్ణ

దువ్వూరు, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పశువులకు నీటితోట్లకు భూమి పూజ నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో సర్పంచ్ దండు చెన్నరాయుడు ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన పశువుల నీటి తొట్ల కు భూమి పూజ నిర్వహించామని ఎంపీడీవో తెలిపారు. వీటిని త్వరగా నిర్మించి పశువులకు నీరు తాగిందుకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దండు చెన్నరాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్,ఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్ బాలమునేయ్య, టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకట సుబ్బయ్య, శెట్టి నాగరాజు యాదవ్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

# చింతకుంటగ్రామంలో రేపటి నుంచి మూడు రోజులపాటు గంగ జాతర

## 19వ తేదీ బండలాగుడు పోటీలు ... డాక్టర్ కోగటం బాల వీరారెడ్డి (మాజీ వైస్ ఛాన్సలర్)



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింత కుంట గ్రామంలో రేపటి నుంచి మూడు రోజులపాటు గంగ జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గంగాభవాని కమిటీ సభ్యులు తెలిపారు. 18వ తేదీ శుక్రవారం ఉదయం కుంకుమార్చన తో పూజలు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. శుక్రవారం రాత్రి పెద్దిరాజు కథ చెప్పబడును తెలిపారు. 19వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జాంబవంతుని జల్లి స్నానము. ఆకు పూజ మధ్యాహ్నం రెండు గంటలకు గంగాభవాని అమ్మవారికిలో మడ వీర కృష్ణారెడ్డి ఇంటి దగ్గర నుంచి పానక పందారం జరుపబడును. 20వ తేదీ ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుం దన్నారు. అమ్మవారికి శుక్రవారం లోమడ విజయలక్ష్మి, లోమడ వీర రాఘవ రెడ్డి, కోగటం పద్మావతమ్మ, కోగటం బాల వీరారెడ్డి, కోగటం సుబ్బ లక్ష్మి, కోగటం సుధీర్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు అభిషేక కార్య క్రమాలు నిర్వహించబడును. 19తేదీ న్యాకేటగిరి వృషభ రాజములకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి 70వేల రూపాయలు రెండవ బహుమతి 50వేల రూపాయలు, మూడో బహుమతి 40 వేల రూపాయలు, నాలుగో బహుమతి 30 వేల రూపాయలు, ఐదో బహుమతి 20 వేల రూపాయలు, ఆరో బహుమతి 10 వేల రూపాయలు ప్రకటించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 19వ తేదీ శనివారం శ్రీరామ మహిళా కోలాట బృందం బ్రహ్మంగారి మఠం వారిచే నిర్వహించ బడినని తెలిపారు. మండలంలోని భక్తులం దరూ హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని గంగ భవాని కమిటీ సభ్యులు తెలిపారు



# కమ్యూనికేషన్స్ స్కేల్స్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ స్థానిక ఎస్‌కేఆర్‌ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్‌లో "కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ ఫార్ టీచింగ్ స్టాఫ్" ప్రోగ్రాం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడినది. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి గురివిరెడ్డి ప్రోగ్రామును ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం ప్రాధాన్యతను గురించి క్లుప్తంగా వివరించారు. కళాశాల ఐ.క్యు. ఎ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ సి.వి.కృష్ణవేణి, అకాడమిక్ కోఆర్డి నేటర్ డాక్టర్ కె. నాగ ముని రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ ప్రోగ్రామ్ అవసరము ఏ విధంగా నేర్చుకోవాలనే విషయాలను వివరించారు. ఈ ప్రోగ్రాం ఆర్గనైజర్ డాక్టర్ బి. కేశవరెడ్డి ప్రోగ్రా గురించి క్లియర్గా వివరించారు, ఇది డిపార్ట్మెంట్ ఆఫ్ఇంగ్లీష్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.




# ఉద్యమాలు ఉధృతం చేస్తాం : సీఐటీయూ

జమ్మలమడుగు మేజర్ న్యూస్ :జమ్మలమడుగు మాస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.అనంతరం టౌన్ సిఐటియు అధ్యక్షులు జి. ఏసుదాసు, కార్యదర్శి దాసరి విజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు పారిశుధ్యకార్మికులకు ఇచ్చిన హామీని నిలపెట్టుకోవాలన్నారు. పి ఫోర్ విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులను ప్రవేటు ఏజెన్సీలకు అప్ప చెప్పితే నష్టపోయేది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు.ఆప్కాస్ను రద్దు చేయాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అలాగే మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు బి.నాగన్న, కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ 36జీవో ప్రకారం క్లాస్ డ్రైవర్లకు జీతాలు పెంచాలన్నారు. 17రోజుల సమ్మెకాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పదవీ విరమణ 62ఏళ్లకు పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వెంటనే జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పారిశుధ్య కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మైఖేల్,గ్రేసమ్మ,రవి,బాలు, ప్రమీలమ్మ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# భాజపా కుట్రలు రాజకీయం పేరుతో చట్టాల దుర్వినియోగం

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై చార్జ్షీట్ దాఖలు

## కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన

కడప సిటీ మేజర్ న్యూస్ భారతదేశ ప్రజాస్వామ్యానికి అవమానంగా, రాజకీయం పేరుతో చట్టాలను ముసుగు చేసుకుని ప్రతిపక్ష నాయకులపై దాడులు కొనసాగుతున్నాయి. మంగళవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ , లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీలపై చార్జ్షీట్ దాఖలు చేయడం పట్ల భారత జాతీయ కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి నేతృత్వంలో కడప ప్రావి డెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట (కేంద్ర ప్రభుత్వానికి చెందిన కార్యాలయంపై వద్ద) కాంగ్రెస్ నేతలు బహిరంగ నిరసన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇది పూర్తిగా రాజకీయంగా ప్రేరేపితమైనదని స్పష్టమవుతుంది. నేషనల్ హెరాల్డ్ అనేది స్వాతంత్ర్య సమరయోధులు స్థాపించిన వార్తాపత్రిక. దీని నిర్వహణకు నాన్-ప్రాఫిట్ సంస్థగా "యంగ్ ఇండియా" ఏర్పడింది. ఇందులోని ఆర్థిక లావాదేవీల్లో ఎలాంటి అక్రమం జరగలేదని ఇప్పటికే పలు విచారణల్లో తేలింది. అయినా ఆర్థిక నేర నిరోధక సంస్థను భాజపా ప్రభుత్వం రాజకీయ రీత్యా దుర్వినియోగం చేస్తోందని తెలిపారు. ఈ చర్యలు పూర్తిగా కాంగ్రెస్ నాయకులను కలుషితపరచాలనే కుట్ర పూరితంగా సాగుతున్నాయని. ఈ చర్యలు చట్టపరమైన అవసరంతో కాకుండా, రాజకీయ ప్రతీకారంతో నడిపిస్తున్న దాడులుగా పరిగణించాలని అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి, స్వేచ్ఛాయుత భావప్రకటనపై మచ్చులేసే చర్య. ప్రజలకు



అర్థమయ్యేలా ఈ కుట్రలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. అధికార భాజపా పార్టీ తన రాజకీయ ప్రత్యర్థులను అణిచి వేయడానికి, విచారణ సంస్థలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటోంది. ఇది రాజ్యాంగ పరిపాలనకు విరుద్ధం అని తెలిపారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయ కర్త ఇర్ఫాన్ భాష, అశోక్ కుమార్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్ మూరతోటి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళబాబు, రహమతుల్లా ఖాన్, షేక్‌నీలం, ముబారక్ భాషా, పఠాన్ ఖాదర్ ఖాన్, సయ్యద్ ఖాజా మైనుద్దీన్, రఫిక్ మొహిద్దిన్ ఖాన్, కమల్ భాష, చిన్న కుల్లాయప్ప, సంజయ్‌కాంత, సయ్యద్ గౌస్ పీర్, పాలెం హరిప్రసాద్, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, అబ్దుల్ సత్తార్, గద్దె సునీత, సిద్ధిక్, సద్దాం, శివారెడ్డి పాల్గొన్నారు.

# పాదయాత్రకు భక్తులు తరలి రావాలి

## 20న తిరుమల యాత్ర ప్రారంభం



రాజుపాళెం, మేజర్ న్యూస్: ఎంతో భక్తి నిష్టలతో ప్రతి ఏటా మండల కేంద్రమైన రాజుపాళెం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి పాద యాత్రగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది కాలినడకన తిరుమలకు చేరుకుంటే కోరిన కోరికలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం ఇప్పటికే ఆరు వార్షికోత్సవాలను పూర్తి చేసుకొని ఏడవ వార్షికోత్సవ పాద యాత్ర కు సన్నద్ధమయ్యారు ప్రతి ఏటా లాగానే ఈఏడు కూడా మండల కేంద్రమైన రాజు పాళెంలోని శ్రీ కోదండ రామాలయం వద్ద నుండి ఈనెల 20న ఆదివారం ఉద యం 5 గంటల నుండి 6 గంటల్లోపు పాద యాత్ర ప్రారంభం అవుతుందని తిరుమల పాదయాత్ర కమిటీ నిర్వాహకులు తెలిపారు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు వారికి ఉదయం అల్పా హారం రెండు పూటలా భోజన సదుపా యాలు ఏర్పాటు చేశా మన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు పాదయాత్రకు తెచ్చు కోవాల్సిన సరంజామతో పాటు ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు ప్రతిభక్తుడు కాలి నడకన తిరుమలకు చేరుకున్న తర్వాత ఉచిత దర్శనానికి వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు

# గ్యాస్ సిలిండర్ల వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

## ఫైర్ ఆఫీసర్ సునీల్ కుమార్



పులివెందుల మేజర్ న్యూస్ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోటరీ పురం కాలనీలో మహిళలకు గ్యాస్ ప్రమా దములు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ,గ్యాస్ ప్రమాదం జరిగిన తర్వాత వాటి నివారణ చర్యలు డెమో ద్వారా పులివెందుల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సునీల్ కుమార్ ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ ప్రమాదాల నుండి ఏ విధంగా జాగ్రత్తలు పాటించాలి అనే జాగ్రత్తలు తెలియజేస్తూ ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తు న్నారు. ఇది ఎంత ఉపయోగకరమో ఆదమరిస్తే అంతే ప్రమాదం. గ్యాస్ సిలిండర్లను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోక పోవటం వల్ల భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేప థ్యంలో సిలిండర్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సి జాగ్రత్తలు సూచిస్తూ

**సిలిండర్లను ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

ఐఎస్ఐ గుర్తు ఉన్న ఎల్ పిజి గ్యాస్ సిలిండర్లను మాత్ర మే ఉపయోగించాలి.గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో సిలిండర్ సీల్ సరిగ్గా ఉందో లేదో చెక్ చేసుకోవాలి.సిలిండర్‌ను ఎప్పుడూ వెంటి లేషన్ ఉన్న ప్రాంతంలోనే ఉంచాలి. మీకు సిలిండర్‌ను సరిగా అమ ర్చటం రాకుంటే సర్వీస్ మ్యాన్ లేదా డెలివరీ పర్సన్ సహాయం తీసు కుంటే మంచిది.సిలిండర్‌కు సమీపంలో పేలుడుకు కారణమయ్యే కిరో సిన్, పెట్రోల్ లాంటి ఫ్యూయల్స్ లేకుండా చూసుకోండి. గ్యాస్ సిలిం డర్‌ను ఉంచే గదిలో గ్యాస్ డిటెక్టర్లను ఇన్‌స్టాల్ చేసుకుంటే మంచిది. ఒకవేళ ఎప్పుడైనా సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ అయితే ఇది హెచ్చరి స్తుంది. వంట అయిపోయిన వెంటనే గ్యాస్ సరఫరాను ఆఫ్ చేయాలి. దీంతోపాటు బయటకు వెళ్తున్నప్పుడు, రాత్రి పడుకునే ముం దు గ్యాస్ ఆఫ్ చేశామో లేదో ఓసారి చెక్ చేసుకుంటే మంచిది.గ్యాస్ లీకేజీలను నివారించేందుకు ఎల్‌పిజి స్టవ్, కనెక్షన్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ ఉండాలి.పిల్లలను ఎప్పుడూ వంటగదికి, ఎల్‌పీజీ సిలిం డర్‌కు దూరంగా ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ ప్రమాదవశాత్తూ గ్యాస్ లీక్ అయినట్లయితే కిటికీలను తెరచి, ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసే యాలి. ఎల్‌పిజి సప్లయర్ లేదా ఎమర్జెన్సీ సర్వీసులను సంప్ర దించా లని సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రోటరీ పురం కాలనీవాసులు పాల్గొన్నారు.

# మేడా రామలక్షుమ్మ నేత్రదానం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని అంకాలమ్మ పేటకి చెందిన మేడా (రామలక్షుమ్మ 86 సంవత్స రాలు) మరణించడంతో ఆమె కుమారులు లక్ష్మీనారాయణ, రాజేంద్ర ప్రసాద్, కుమార్తె లీలా వతి, రాజేశ్వరి, రమాదేవి, కోడళ్ళ సుజాత, తులసి నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ



మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని,కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన కుటుంబ సభ్యులు నేత్ర దానం పై అవగాహన కలిగి నేత్రదానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం నేత్రదా నం చేయదలచుకున్న వారు 7093204537 లేదా 9966500364 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా నేత్రదా నానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధు వులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన అవినాష్ రెడ్డి

చక్రాయపేట మేజర్ న్యూస్:అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన స్కూల్ హెడ్మాస్టర్ కానాల నాగి రెడ్డి దంపతుల కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యు లు వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.రాయచోటిలో సోమవారం జరిగిన వారి వివాహ కార్యక్రమానికి హాజరై సుధ కల్యాణ వేదికలో నూతన వధూవరులు హర్షవర్ధన్ రెడ్డి యోషిత రెడ్డిను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు రాయచోటి ప్రముఖ వైద్యులు బయారెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు చక్రాయపేట మండల సచివాల యాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి,అమర్నాథ్ గంగారపువాండ్ల పల్లి సర్పంచ్ మల్రెడ్డి, గండి కోవూరు సర్పంచ్ మోపూరి కిరణ్ కుమార్ రెడ్డి, చక్రాయపేట సర్పంచ్ హర్షద్ పాల్గొన్నారు.

# కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాల గంగాధర్ రెడ్డి




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్అసోసియేషన్. నూతన కార్యవర్గంను కడప మున్సిపల్ గ్రౌండ్ సమీపంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యవర్గంలో పులివెం దుల నియోజకవర్గానికి చెందిన బాలగంగాధర్ రెడ్డి, ప్రెసిడెంట్‌గా, ప్రధాన కార్యదర్శి సి నాగేంద్ర, ట్రెజరర్ టి.ఆంజనేయులు, అసోసి యేట్ ప్రెసిడెంట్గా జి శ్రీనివాసులు, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నోడల్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్ రవికుమార్ ను మర్యాదపూర్వకంగా బుధవారం వారు కలిసి దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొబిషన్, ఎక్సైజ్ డిపా ర్ట్మెంట్‌లో ఉన్న పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి ఆయనకు వివరించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ కాని స్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌లకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసు కొస్తే నా వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని వారికి మాటిచ్చారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గీత పాల్గొన్నారు.



# ఆర్కే అపార్టుమెంట్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ అగ్నిమాపక ఆఫీసర్ చంద్రుడు ఆదేశాల మేరకు బుధవారం అగ్నిమాపక వారోత్సవాలు మూడో రోజు సందర్భంగా ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి. సుధాకర్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది బద్వేల్ అగ్నిమాపక కేంద్రం నుండి బయలుదేరి కరపత్రము లు పంచుతూ పాత బద్వేల్ టౌన్ పోరుమామిళ్ల రోడ్డు నందు ఆర్కే అపార్ట్మెంట్ నకు చేరుకొని అక్కడ ఉన్న ప్రజలకు కరపత్రాలు పంచి ఎల్పిజి గ్యాస్ సిలిండర్ నుండి అగ్ని ప్రమా దములు జరిగినప్పుడు ఏ విధంగా ఆర్పవలెను అని ప్రయోగపూర్వకంగా చూపించడ మైనది. వేసవి కాలము నందు నీటి కుంటలు, బావులు కాలువలు నందు దిగు సమయము నందు తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రతలు వివరించడం అయినది. కార్యక్రమం నందు పెద్ద సంఖ్యలో ప్రజలు, అగ్రిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# బైపాస్ లోని ఫ్లడ్ లైట్లను మరమ్మతులు చేయాలి: డివైఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :జమ్మలమడుగు ప్రొద్దుటూరు బైపాస్ నందు వున్న ఫ్లడ్ లైట్లను మరమ్మతులు చేయాలని జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. బుధవారం జమ్మలమడుగులోనీ మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా పొద్దుటూరు బైపాస్ ఏరియాలో కూడలిలో ఉన్న ఫ్లడ్ లైట్లు వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.ముఖ్యంగా హైవే పనులు జరుగుతుండటంతో రోడ్డు మార్గం వన్ వే కావడంతో రాత్రి సమయంలో లైట్లు లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఎక్కువ అన్నారు.కావున సమస్యను గుర్తించి లైట్లను మరమ్మతులు చేయాలని కోరుతున్నాం అన్నారు.మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ త్వరలోనే లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు సుహాన్ పాల్గొన్నారు.

సూర్య
KADAPA కడప జిల్లా
17 - 04 - 2025 గురువారం

# ఆచార్య మూల.మల్లికార్జున రెడ్డికి అరుదైన గౌరవం

## డా. తవ్వా వెంకటయ్య హర్షం



ఖాజీపేట మేజర్ న్యూస్ ఏపీ ప్రభుత్వం 2025 సంవత్స రానికి సంబంధించి నాటక రంగ దినోత్సవాన్ని పురస్క రించుకొని కందుకూరి విశిష్ట పురస్కారాన్ని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి కి ప్రకటించడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వపు సభ్యులు డా తవ్వా.వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. మల్లికార్జున రెడ్డి జీవితం లక్షల మందికి ఆదర్శమైందన్నారు ఎందుకంటే కృషి ఉంటే మనుషులు ఋషులవుతారన్న సినీ గేయకవి వేటూరి సుందర రామమూర్తి మాట లు అక్షరాల నిజం చేస్తూ అతి సామాన్య రైతు కుటుంబంలో జన్మించి వారు అంచలంచెలుగా ఎదిగి తనను తాను తయారు చేసుకున్న స్వశిల్పి ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అని కొనియాడారు. కష్టాలను, అవమానాలను, నిరాశా నిస్పృ హలను, జీవిత సవాళ్ళ ముళ్ళ బాటను అక్షరాల పూలబాటగా మార్చుకున్న మహెూన్నత అక్షర శిఖరం ఆచార్య మూల అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న మరో మాటను వాస్తవం చేస్తూ చిన్న ప్పుడు తన చుట్టూ అలుముకున్న ప్రతి కష్టాన్ని అలవోకగా తన శ్వేదబిందువుల చేత అధిగమించిన ఘనాపాటి ఆచార్య మల్లికార్జున రెడ్డి అని పేర్కొన్నారు తల్లిదండ్రులు ఆయనను వ్యవసాయం బాట పట్టిస్తే వ్యవసాయం చేశారు. తెలిసి తెలియని వయసులో వీధి రౌడీకి ఏమాత్రం తీసుకొని మనస్తత్వంతో చిన్నాభిన్నమైన తన జీవితాన్ని తానే మలుచుకున్నారని గుర్తు చేశారు.జీవిత ప్రారంభంలో అక్షరాలు నేర్చుకోవడంలో తప్పటడుగులు వేసినా అందులో వేగాన్ని అందుకొని వెలుగుతో తన జీవితాన్ని తాను దిద్దుకుని స్వయంకృషితో ఆదర్శ ఆచార్యు లైన వైనం లక్షల మందికి ఆదర్శ నీయమన్నారు. ఓటమి నుండి గెలుపు వైపు సాగిన తీరు, వీధి రౌడీ మనస్తత్వం నుండి విశ్వవిద్యాలయ ఆచార్య పదవి వరకు జరిగిన జీవిత నిర్మాణం. కోట్ల మందికి మార్గదర్శ కత్వమౌవుతుందని తవ్వా చెప్పారు. మూల జీవితం వడ్డించిన విస్తరి కాదని చిల్లర తిరుగుళ్ళ నుండి సాహితీ చిచ్చర పిడుగుగా రూపొందడం ఆయనకే చెల్లిందని అన్నారు. సొంత ఊర్లో ఉండడానికి వీలు లేదంటూ కన్నవాళ్ళు పట్టణపు బాట పట్టిస్తే అయోమయం, గందర గోళం ఆయనను చుట్టేస్తే ఏమాత్రం కృంగిపోకుండా తన బ్రతుకు దారికి తాను నడకలు నేర్పాడని చెప్పారు. నిరాశ నిస్పృహలు, అశాంతి, అలజడి, అపనమ్మకం ఇవేవీ తన జీవిత నిఘంటువులో తావు లేకుండా ఆశ, పట్టుదల, నేర్చుకోవడం వంటి వాటిని మాత్రమే వంట పట్టించుకొని క్రమక్రమంగా వెలుగు రేఖల వైపు పయనం సాగించా రని 14 పుస్తకాలను రచించి, 32 పుస్తకాలకు సంపాదకత్వం వహిం చి, 7 అంతర్జాతీయ సదస్సులను నిర్వహించి, 40 జాతీయ సదస్సు లలో పత్ర సమర్పణ చేసి, సాహితి క్షేత్రంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు మ.సుమారు 100కి పైగా పరిశోధన వ్యాసాలను రాశారని 100కి పైగా పుస్తకాలకు ముందు మాటలు రాశారని చెప్పారు. రాయలసీమ నాటక వికాసంపైన విశేషమైన కృషి చేసి ప్రపంచానికి పరిచయం కాకుండా కనుమరుగైన ఎంతోమంది నటులను, నాటక రచయితలను వెలుగులోకి తీసుకొచ్చిన ఘనత మూలకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు



# అవినాష్ రెడ్డిని కలిసిన వైకాపా ముస్లిం మైనార్టీ నాయకులు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ లోక సభ రాజ్యసభలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వక్స్ బిల్లును వ్యతిరేకించినందుకు వైకాపాముస్లిం మైనార్టీ నాయకులు నూర్ భాషా సంఘ అధ్యక్షుడు రసూల్, జిల్లా వైకాపా ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా లు బుధవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో కలసి ఆయనను దృశ్యాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్రంలోని మోఢీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తుఅన్నారు. రాజ్యాం గం కల్పించిన ఆర్టికల్ 15,16,24 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసు కొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, ఇతర మతస్తులను గాయపరుస్తున్నట్లు ఉంద న్నారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపి వైయస్అవినాష్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త

## ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు



వేంపల్లె, మేజర్ న్యూస్: సతీసహగమనమును వ్యతిరేకించిన తొలి యుగపురుషుడు కందుకూరి విరేశలింగం పంతులు, గొప్ప సంఘ సంస్కర్త ,వివేకావర్ధినితో పాత్రికేయానికి వన్నెతెచ్చిన బహుముఖ ప్రజ్ఞశాలి, హితకారిణి సమాజమే అలంబానగా ఎందరో ఆపన్నులకు కొత్త జీవితాన్ని అందించారని వైస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం కందుకూరి వీరేశలింగం జయంతి ని పురస్కరించుకొని ఆ కళాశాల తెలుగు శాఖ ఆధ్యక్షురాలు డాక్టర్.నాగలక్ష్మి దేవి కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యన్నతికి, సంక్షేమానికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులని, రచయితగా తెలుగుజాతి గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి అన్నారు.సాంఘిక దూరా చారాలను కూకటి వేళ్ళతో రూపుమాపెందుకు అయన చేసిన సేవలు మరువలేనివి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ప్రిన్సిపాల్ నాగేంద్ర,కళాశాల గ్రంధాలయ అధ్యక్షులు మాధవరావు, కంప్యూటర్ లెక్చరర్ కిరణ్మయి,రేష్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ డబ్ల్యూ పిసి పరిశీలన

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలంలోని కొలవలి గ్రామపంచా యతీ పరిధిలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించినట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. ఎస్ డబ్ల్యూ పిసి తోపాటు సచివాలయం, ఎంపీపీ పాఠశాల, అంగన్వాడి పాఠశాల, పారిశుధ్యం, ఉపాధి పనులను పర్య వేక్షించడం జరిగిందని తెలిపారు.అలాగే కొడవలి గంగమ్మ దేవతను దర్శించి ముద్దనూరు మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఏపీవో గంగయ్య, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు వివరించారు.



## కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, రచయిత

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్: స్వర్గీయ వీరేశలింగం పంతులు గొప్ప సంఘ సంస్కర్త, రచయిత,నవ్యాంధ్ర వైతాళికుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. స్వర్గీయ కందుకూరి 177వ జయంతిని కాంగ్రెస్ నాయకులు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. సాహిత్యాన్ని శక్తివంతమైన ఆయుధంగా చేసుకుని బాల్య వివాహాలు,స్త్రీల పట్ల వివక్ష,అవిద్య, అవినీతి, సాంఘిక దురాచారాలను రూపుమాపుటకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని శ్లాఘించారు.స్త్రీ విద్యను, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. సంఘ సంస్కరణలతో పాటు తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారన్నారు.గద్య తిక్కనగా పేరు గాంచారు. ఈ జయంతి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్. సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, వెంకటేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎండిఎస్‌తో అధిక దిగుబడులు

## మండల వ్యవసాయాధికారి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల డివిజన్ లోని పోరు మామిళ్ల మండలం రంగసముద్రం గ్రామంలో ఉషారాణి ఒక ఎకరా విస్తీర్ణంలో పి ఎమ్ డి ఎస్ 30 రకాల విత్తనాలతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతం వేసి సోయింగ్ చేయించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వరహరికుమార్ మాట్లాడుతూ గ్రామంలోని రైతు లందరూ ప్రధాన పంటకు ముందు ఈ పీఎండిఎస్ వేయడం వల్ల భూమిలో అన్ని రకాల పోష కాలు పెరుగుతాయి అన్నా రు. పంట దిగుబడి పెరిగి, భూమి సారవంతం అవు తుందన్నారు. పశువుల కు మేతగా కూడా ఉపయో గపడుతుందని కార్యక్రమంలో ఏపిఏ ఖాసిన మాస్టర్ ట్రైనర్, వీర నారా యణ. డిఎంఎంటి. శ్రీనివాసులు. రాజశేఖర్ రెడ్డి. ఐసిఆర్పి రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో గణేశ సాయి ఆలయ 13వ వార్షికోత్సవం



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణంలో ఉన్న శ్రీ గణేశ సాయి ఆలయం 13వ వార్షికోత్సవ వేడు కలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భం గా పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ బి. చక్రపాణి రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయంలో సామూహిక సత్య సాయి వ్రతాన్ని ఆచరించారు. చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై వ్రతంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్య క్రమాలు, వేద పారాయణం భక్తులకు ఆధ్యా త్మిక ఆనందాన్ని అందించాయి. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కోలాటం,భక్తి గీతాలు,సాయి లీలా విన్యాసాలు వంటి కార్యక్రమాలతో ఆహ్లాదాన్ని అందిం చారు. చిన్నారులు భక్తి నృత్యాలతో అలరిస్తే, కోలాటంతో సందడి వాతా వరణం నెలకొంది. అనంతరం శ్రీ గణేశ సాయి స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా పాఠశాల ప్రాంగణంలో తిప్పి, పుష్పాలతో అలంకరించిన పల్లకిలో భక్తి శోభను చాటారు. భక్తులు “ఓం శ్రీ సాయినాథాయ నమః” నినాదాలతో ప్రాంగణాన్ని ప్రకా శింపజేశారు. ఆహ్వానితులం దరికీ ప్రత్యేక పూజా ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు సమష్టిగా ఈ వేడుకలను విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ బి. చక్రపాణి రెడ్డి మాట్లా డుతూ 13 ఏళ్లుగా మా పాఠశాలలో భక్తి శ్రద్ధలతో సాగుతున్న గణేశ సాయి సేవా యాత్ర మరింత విశ్వాసం, సమర్పణతో కొనసాగు తుంది అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న

# ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని వసుంధర కళ్యాణ మండపం మరియు అమ్మవారి శాల వాసవి కళ్యాణ మండపం లలో జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఆయన సతీమణి తులసమ్మ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గుబ్బ చంద్రశేఖర్, జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రసాద్, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సార్ఐటీ లో ఘనంగా ఎంబిఎ ఫేర్‌వెల్ డే




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో ఎంబిఎ ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిజంగా ఇది మీ అందరికి ఒక మంచి శుభదినము మొదటి సంవత్సరము విద్యార్థులు రెండవ సంవత్సరము విద్యార్థులకు వీడ్కోలు సమావేశము నిర్వహించడము అభినందించదగ్గ విషయము అని అన్నారు. ఎంబిఏ హెచ్.ఓ.డి డాక్టర్ షబానాబి మాట్లాడుతూ మేనేజ్మెంట్, ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ సహా హెచ్.ఓ.డిల సంపూర్ణ సహకారముతో నేను నా హెచ్.ఓ.డి బాధ్యతను నిర్వహించడము జరుగుతున్నది అని చెప్పడానికి గర్వ పడుతున్న అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు మాట్లాడుతూ మీ భవిష్యత్తును మంచి నిర్ణయాలతో ఎంచుకొని సమాజానికి మీ తల్లితండ్రులకు గౌరవము తెచ్చే విధంగా ఉండాలని అన్నారు. సీనియర్ విద్యార్థి మహిత మాట్లా డుతూ ఈ రెండు సంవత్సరాలలో చాల జ్ఞాపకాలను నింపుకొని అలాగే నాకు చక్కటి విద్యను అందించిన అధ్యాపకులకు, హెచ్.ఓ.డి కి కృతజ్ఞతలు తెలుపు కుంటూ ఈ కళాశాలను వదిలి వెళ్ళిపోతున్నందుకు బాధ అదే సమయములో ఎం.బి.ఏ అయ్యిపోయిందన్న ఆనందముతో వెళ్ళిపోతున్నాను అని అంది. మరో విద్యార్థి అజీజ్ మాట్లాడుతూ నేను థర్డ్ సెమిస్టర్ లో సబ్జెక్టు అర్థం కాక కొంచెట ఇబ్బందిగా వున్నా సమయంలో హెచ్.ఓ.డి ఎక్కువ శ్రద్ధ తీసుకొని తనకు పూర్తి గా సహకరించింది అని తెలిపారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెం ట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి ఈ సందర్భంగా మీరందరు జీవితములో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఫేరెవెల్ డే శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం విద్యార్థులు పాటలునృత్యాలతో సీనియర్లకు వీడ్కోలు పలికారు.

## లింగాల ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పరీక్షలు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పిహెచ్,సి, ఇం ఛార్జి వైద్యాధికారి డా. జి. స్రవంతి సమక్షంలో పులివెందుల డివిజన్ డిప్యూటీ డీఎమ్,హెచ్,ఓ, డా. ఖాజా మొయినుద్దీన్ సర్ పర్యవేక్షణలో లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లింగాల మండల పరిధి లోని 19 మంది గర్భవతుల కు స్కానింగ్ పరీక్షలు గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య నిర్వహించారు. ఈ స్కానింగ్ పరీక్ష ద్వారా తల్లి గర్భంలో పిండం అభివృద్ధి, బిడ్డ ఎదుగుదల,లోపాలు, గర్భం స్థితిగతులను తెలుసుకొనవచ్చును. పిండం ఎదుగుదల గురించి, తీసుకోవలసిన ఆహార పదార్థాలు, జాగ్రత్తల గురించి తల్లులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి, హెచ్, సి, సూపర్ వైజర్‌లు, ఎం,ఎల్, హెచ్,పి,లు, ఆశ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటకాలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

### నటులను సన్మానించుకోవడం మన సంస్కృతి - వైవియు రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ.



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశలో గొప్ప వారి చరిత్రలు చదివి వారి ఆదర్శనీయమైన ఆలోచనలను జీవితానికి అన్వయించుకొని అనుసరించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ అన్నారు. వైవీయూ లలిత కళల శాఖలో కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భంగా 'నాటక రంగ దినోత్సవం' బుధవారం నిర్వహించారు. కందుకూరి చిత్రపటానికి వైవీయు రిజిస్ట్రార్ ప్రొ.పి. పద్మ, డీన్ ప్రొ.కె.గంగయ్య, శాఖ హెడ్ డా. కె. మృత్యుంజయరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం బాల్య వివాహాలను నిషేధించడం, వితంతు వివాహాలను ప్రోత్సహించడంతో పాటూ బాలికల విద్య కోసం కృషి చేసిన మహానుభావుడని వివరించారు. నాటక రంగానికి ఆయన చేసిన కృషి గొప్పదని, మొట్టమొదటి తెలుగు నవల రాజశేఖర్ చరిత్ర ఆయన రాసినదే నన్నారు. నాటకాలు సంస్కృతికి గుర్తులని నటులను సన్మానించుకోవడం సంస్కృతిని కాపాడుకోవడమేనన్నారు. విద్యార్థి దశలో గొప్ప వారి చరిత్రను చదివి వారి ఆదర్శనీయమైన ఆలోచనను విద్యార్థులు అనుసరించాలని ఆమె కోరారు. హిస్టరీ అండ్ ఆర్కియాలజీ ప్రొఫెసర్, ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్ డీన్ ప్రొఫెసర్ కె. గంగయ్య మాట్లాడుతూ,, దేశ సంస్కృతిని కాపాడేవీ నాటకాలేనని తెలిపారు. భారతదేశంలో సంఘసంస్కర్తలు వారి ఆదర్శనీయమైన జీవితాలను గుర్తుకు తెచ్చారు. ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ కే మృత్యుంజయరావు మాట్లాడుతూ నాటకాలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని ఒక మంచి మార్గంలో మనల్ని తీసుకువెళ్తాయని తెలిపారు. ఫైనాన్స్ శాఖకు అధికారులు అందిస్తున్న సహకారం వల్లనే శాఖ అభివృద్ధి జరుగుతోందన్నారు. అనంతరం నాటక రంగంలో అనేక నంది అవార్డులు, హంస అవార్డులు, కందుకూరి పురస్కారాలు అందుకున్న రంగస్థల కళాకారులు, నటులు అయిన కొడవలూరు చంద్రశేఖర్ రాజు, ఎడవల్లి కృష్ణమూర్తి,పి.యశోద, డా. నీలం బాలగంగాధర్ తిలక్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమాన్ని లలిత కళల శాఖ అధ్యాపకులు డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి సభా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా నటులు పద్యాలను, నటనలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో లలిత కళల శాఖ అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్ . బి చిన రాయుడు, బి వీరప్ప, ఎం. వాసవి, చంటి సూరి, సిద్ది రాజ్, టెక్నికల్ అసిస్టెంట్ వి. సుధాకర్, ఆఫీస్ సిబ్బంది లక్ష్మయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసా లోని శరవత్ - షోడా తాగితే బేజారు...!!

### ప్రొద్దుటూరు నుండి ఆటోలో వస్తున్న విషపు రాసాయాణాలతో కూడిన శీతల పానీయాలు
### పట్టించుకోని సంబంధించిన అధికారులు - యదేచ్ఛగా వ్యాపారం - ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం
### సీసాల్లపై తయారీ తేదీ ముద్రణ ఎక్కడా - చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** ఓ వైపు ఎండలు మండుతుంటే ఎక్కడ వడదెబ్బ తగులుతుందో అని ప్రజలు భయం భయంతో వనికి పోతుంటే మరో వైపు సీతల పానీయాల అయిన సీసాల్ల పై తయారీ తేదీ ముద్రించకుండా ఇష్టమొచ్చినట్లు తయారీ చేసి ప్రజల ఆరోగ్యంతో చలాగాటం ఆడుతున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని శరవత్ , షోడా తయారీ చేసే వ్యాపారులు అధిక ధరలకు కూల్‌డింక్స్ విక్రయిస్తూ అధిక లాభాలు ఆర్జిస్తూ...నిలువునా దోచుకుంటున్నారు. ఎటువంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రొద్దుటూరు పట్టణంలో నుండి విచ్చలవిడిగా జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం, ముద్దనూరు, కొండపురం, ఎర్రగుంట్ల, తదితర మండలాలకు ఎటువంటి పర్మిషన్ లేని శరవత్,షోడా లను విక్రయిస్తున్నారని అనారోగ్యం పాలైన పిల్లల తల్లీ, తండ్రీలు వాపోతున్నారు. ఈ సీసాలు తయారుచేసే కంపెనీలు తప్పనిసరిగా ఐఎస్ఐ సర్టిఫికెట్ పొంది ఉం డాలి. అవేమి ఇక్కడ కనిపించవు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యత లేని రంగు పొడితో కలిపినా రసాయానాలను అందిస్తున్నారు. కూల్డ్రింక్స్ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు కొన్ని నియమ నిబంధనలు పెట్టినప్పటికీ వాటిని పక్కకునెట్టి గడువు లేని షరవత్,షోడా విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ప్రొదటూరు వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా గడువు తయారీ, ముగిసిన తేదీ ముద్రణ లేకుండా సీసాలలో నింపి విక్రయిస్తున్నారు. వీటిలో ఉన్న కరగని మలినాలు, లవణాలను తొలగించిన తర్వాత వాటిలో ఉన్న బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులను నాశనం చేసిన తర్వాత సీసాళ్ళలో నింపాలి ఉండగా నేడు విక్రయిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించక పోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. షాప్ వాలు ప్రజలకు అధిక ధరలు విక్రయించి ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ఈ వ్యవహారం ప్రొద్దుటూరు పట్టణ వ్యాప్తంగా కొనసాగుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. షోడా, శరవత్ గడువు,ఎక్సపేర్, ఐ.ఎస్.ఐ,లేని అనధికార కూల్డ్రింక్స్ అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై ప్రత్యేక నిఘా పెట్టి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా ఏ ఒక్క వ్యాపారిపైనా చర్యలు తీసుకునే దాఖలాలు లేవని వినియోగదారులు వాపోతున్నారు. నిత్యం లక్షలాది రూపా యలు టర్నోవర్ కలిగిన కూల్డ్రింక్స్ పైన తయారీ తేదీ ముద్రించకపోవడం శోచనీయం. వీటిపై సంబంధిత అధికారులు స్పందించి విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన ఐఎస్ఐ. గుర్తింపు కలిగిన శరవత్, షోడా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# వక్స్ బోర్డ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడితే ఉద్యమిస్తాం..!

### వక్స్ బోర్డ్ సవర్ణ బిల్లు రద్దుచేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలి - డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శుల డిమాండ్




**బద్వేల్ మేజర్‌న్యూస్:** వక్స్ బోర్డు సవర్ణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని వక్స్ బోర్డ్ ఆస్తులు కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తుందని అలా చేస్తే చూస్తూ ఊరుకోమని ఉద్యమిస్తామని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ లు తెలియజేశారు. బుధవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్, షరీఫ్, ఎస్ కే ఆదిల్‌లు మాట్లాడుతూ ఈనెల 5 అర్ధరాత్రి వక్స్ సవరణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారని వారన్నారు ముస్లిం మైనార్టీలపై భౌతిక దాడులు చేస్తుంటే వాటిని ఖండించకుండా ప్రేక్షక పాత్ర పోషించడం సరైన కాదన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ముస్లింలకు న్యాయం చేస్తానని మాయమాటలు చెబుతున్నారని ఈ చట్టం ముస్లింలకు నష్టమే తప్ప లాభం లేదని వారు అన్నారు వక్స్ బోర్డ్ ఆస్తులను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టినందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని పైగా ముస్లింలపై కపట ప్రేమ చూపుతున్నారని వారు తెలిపారు రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో వక్స్ బోర్డు ఆస్తులు పై వ్యతిరేక తీర్మానం చర్చించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని అలా పంపకపోతే కూటమి ప్రభుత్వం చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వారు తెలిపారు ఎన్నికల ముందు ముస్లింలకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి హామీని పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వానికి తొత్తులుగా రాష్ట్ర ఎంపీలు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఈ రాష్ట్ర ఎంపీలు వక్స్ బోర్డు ఆస్తులు కాపాడుకుండా కేంద్ర ప్రభుత్వానికి సపోర్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అవసరమైతే తమ ఎంపీలు చేత ముస్లిం మైనార్టీలకు అనుకూలంగా వక్స్ బోర్డు ఆస్తులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు లేనిపక్షంలో మైనార్టీల అందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు పి యువరాజ్ ఎస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలి

## కడపలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి: సిపిఎం

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలో హుస్సేన్ పీర్ దర్గా నందు బుధవారం వక్ఫ్ బోర్డు సవరణ చట్టం. రాజ్యాంగ బద్ధత సవాళ్లు అనే అంశంపై ఈనెల 21 సోమవారం కడప ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా పోరుమామిళ్లలో సిపిఎం మండల పార్టీ అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ చాంద్ బాష పాల్గొని అనంతరం ఆయనమరియు పోరుమామిళ్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి యన్ బైరవప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలోని బి జె పి,ఎన్ డి ఏ ప్రభుత్వాలు ఏప్రిల్ 5 తేదీన అర్ధరాత్రి వక్ఫ్ సవరణ చట్టానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం పర్సనల్ లా బోర్డు మరియు ప్రజా సంఘాలు సుప్రీంకోర్టుకు ఆశ్రయించడం జరిగింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ కేసును విచారించుటకు అంగీకారం తెలిపింది. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని ప్రపంచానికి చాటిన ప్రజల మధ్య మతోన్మాదానికి ప్రజల మధ్య అలాల్, పేరుతో హిజాబ్ పేరుతో ఆహారం పేరుతో త్రిబుల్ తలాక్ పేరుతో ముస్లిం మైనార్టీలపై భౌతిక దాడులు చేస్తుంటే వాటిని ఖండించకుండా ప్రేక్షక పాత్ర పోషించడం సరైంది కాదన్నారు నరేంద్ర మోడీ ముస్లింలకు న్యాయం చేస్తానని మాయ మాటలు చెబుతున్నారు. ఈ చట్టం ముస్లింలకు నష్టమే తప్ప లాభం లేదన్నారు. భారతదేశంలో అతిపెద్ద భూములున్న సంస్థలు మూడు ఉన్నవి ఒకటి మిలటరీ భూములు, రెండవది రైల్వే రంగం, మూడవది వక్ఫ్ బోర్డు ఆస్తులు.పై ఆస్తులు మోడీ కార్పొరేట్ సంస్థ ఆదాని కి ఎప్పుడో కట్టబెట్టారు. ఇప్పుడు ముస్లింల ఆస్తి పైన నరేంద్ర మోడీ కన్ను పడింది. ఈ ఆస్తులను 52 కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేటకు నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధమైంది. ముస్లింల పైన కపట ప్రేమ చూపిస్తున్నారు అని వారు అన్నారు. ఈ రౌండ్



టేబుల్ సమావేశానికి సభ అధ్యక్షులుగా జి ,చంద్రశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, ప్రధాన వక్తలుగా ఎన్,తులసి రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు,ముఖ్య అతిథులుగా ఎస్, అబ్దుల్ సుభాన్ ఆవాజ్ కమిటీ రాష్ట్రఅధ్యక్షులు, వక్తలుగా ఎండి విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,గాలి చంద్ర సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, డెమోక్రసీ ,సుబ్బరాయుడు,ఆర్ఎస్ జె,జయవర్ధ కార్యదర్ కార్యదర్శి ,బి శ్రీనివా ప్రతినిధి ,పి ఓబుళపతి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,పి పుల్లయ్య రామాంజనేయులు ఏపీ దళిత మిత్ర సంఘం, ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి లౌకికవాదులు ప్రజాస్వామ్యవాదులు హిందూ ముస్లిం క్రైస్తవ సోదరులు ప్రతి ఒక్కరూ పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల అవాజ్ మండల కార్యదర్శి అబ్దుల్ గపూర్ షరీఫ్, మహబూబ్ పిరా, హుస్సేన్ పీరా, షరీఫ్, టైలర్ షరీఫ్, చెన్నారం ఖాజావలి, నాయబ్, మస్తాన్ పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామికి వెండి పర్వతాలు వాహన సేవ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు వెండి పర్వతాలు వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తాదులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# వివేకానంద స్కూల్ గుర్తింపు రద్దు : డీఈవో

కడప, మేజర్‌న్యూస్ : కమలాపురంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు ప్రాంతీయ సంయుక్త సందాలకులు, పాఠశాల విద్య, కడప వారు గుర్తింపు రద్దు చేయడం జరిగినది. కావున వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు జిల్లాలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం ఈ పాఠశాల యందు చదువుచున్న విద్యార్థులను ఇతర పాఠశాలలందు చేర్పించవలసినదిగా మరియు నూతనంగా ఏ విద్యార్థికి కూడా అడ్మిషన్ చేయకూడదని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ షంషుద్దీన్ తెలియజేయడమైనది.

# జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి

## టిఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బడుగు,బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జీవో నెంబర్ 77 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలనీ డిమాండ్ చేస్తూ కమలాపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కె.అహల్య కి ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 2020 డిసెంబర్ లో ప్రైవేట్ యూనివర్సిటీలు,పీజీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలో, పీజీ, ఎంబీఏ,ఎంసీఏ లాంటి టెక్నికల్ కోర్సులు చేసే వారికి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వబోమని గత రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవో నెంబర్ 77 ను విడుదల చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కొన్నివేల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థినీ,విద్యార్థులు ఉన్నత చదువులుకు దూరం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యువగలం పాదయాత్ర ,ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మేము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 77 ను రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.ప్రభుత్వ యూనివర్సిటీలలో పీజీ కోర్స్ చదివేందుకు సీట్ రాకపోతే ప్రైవేట్ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు,పీజీ సెంటర్లలో మేనేజ్మెంట్ కోటా కింద చేరాలంటే ప్రతి సంవత్సరానికి 45 వేలు రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు,ఆర్థిక పరిస్థితి లేకపోవటం వలన కొన్ని వేల మంది విద్యార్థినీ,విద్యార్థులు పీజీ కోర్సులలో చేరకుండా,వారి ఉన్నత ఉజ్వల భవిష్యత్తుకు ఆటకం



ఎదురవుతుందన్నారు. కావున ఇచ్చిన హామీ పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 77 ను రద్దు చేసి,పీజీ కోర్సులు చదువుకోవాలని ఉన్న ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ రామచంద్ర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలం పెద్ద కాంపల్లె (ఇప్పపెంట - 2)లో నూతన శ్రీ శ్రీ రామ చంద్ర స్వామి ఆలయంలో శ్రీ మహా గణపతి సహిత (శ్రీ శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత) శ్రీ రామ చంద్ర స్వామి దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రతిస్థాపన, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో కమలాపురం శాససభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీతారాముల కళ్యాణంకు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతకొమ్మాదిన్నె మండలం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సేవలో "పోలీస్"

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డి. ఎస్పీ భావన

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రమైన రాజుపాళెం పోలీస్ స్టేషన్ ఆవరణంలో చలివేంద్రాన్ని బుధవారం ప్రొద్దుటూరు డిఎస్పిపి.భావన ప్రారంభించారు చలివేంద్రంలో మట్టి కుండలలో స్వచ్ఛమైన తాగునీటిని నింపి ప్రజలకు అందించే ఏర్పాట్లు చేశారు పోలీస్ స్టేషన్ పక్కన ప్రధాన రోడ్డు ఉండడంతో ప్రతినిత్యం ప్రొద్దుటూరు పట్టణం నంద్యాలజిల్లా ఆళ్లగడ్డకు వాహనదారులు ఈదారిలో ఎక్కువగా వెళుతూ ఉంటారు అలాగే ప్రజలు పొలాలకు వెళ్లి ఇంటికి వచ్చే రైతులతో రద్దీగా ఉంటుంది పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈచలివేంద్రం ప్రారంభోత్సవంలో ఎస్ఐ వెంకటరమణ ఎఎస్ఐ సిద్దయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆస్తి పన్నుపై రాయితీ పన్ను పెంపు

## కమిషనర్ జగన్నాథం

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణ ప్రజలు ఆస్తి పన్ను బకాయిలపై 50 వడ్డీ రాయితీ వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగన్నాథం ఓ ప్రకటనలో తెలిపారు. రాయితీ గడువు ఈనెల 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. బకాయలను ఏక మొత్తముగా చెల్లించి రాయితీ పొందాలని సూచించారు కావున పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరడమైనది.

